




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 14 ఏప్రిల్ 2025 పేజీలు 10


## భారత రాజ్యాంగాన్ని

# పరిరక్షించుకోవాలి

**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉద్యోగులు, విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠికా పఠనం చేయించిన మంత్రి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న 'సామాజిక సాధికారత ఉత్సవాల్లో' భాగంగా ఆదివారం డా. బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పరిపాలన భవనం వద్ద "భారత రాజ్యాంగ పీఠిక"ను ఉద్యోగులు, విద్యార్థుల చేత మంత్రి పఠనం చేయించారు. రాజ్యాంగ రక్షణకు కట్టుబడి మిగతా 2లో

## కాంగ్రెస్, బీజేపీ రెండు ఢిల్లీ పార్టీలు

# దొందు దొందే

- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయమే జరిగింది
- రేవంత్‌ను నమ్మితే తులం బంగారం కాదుగా, రోల్డ్ గోల్డ్ కూడా దొరకదు
- బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు భారీగా తరలి రావాలి : కేటీఆర్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్, బీజేపీ వంటి రెండు ఢిల్లీ పార్టీల ఆలోచన, వైఖరి ఒక్కటేనని, ఎన్నికల సందర్భం ఏదైనా ఈ రెండు పార్టీలకు కర్రుగాల్చి వాత పెట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 27వ తేదీన వరంగల్ (ఎలుకతుర్తి ) లో జరగనున్న బిఅర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి సాయిగార్డెన్స్ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన సన్నాహక మిగతా 2లో

## వలస కులాలను తెచ్చి బీసీలపై అదనంగా రుద్దొద్దు

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆగ్రహం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని, వలస కులాలను తెచ్చి బీసీలపై అదనంగా రుద్దితే సహించమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ (ఏ) కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీసీ జేఏసీ తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వంలో తొలగించిన 27 బిసి కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే సహించమన్నారు. ప్రభుత్వం అనుకుంటే వారిని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో చేర్చుకోవటానికి తమకు అభ్యంతరం మిగతా 2లో

## ఘనంగా బీపీ మండల్ అవార్డుల ప్రధానోత్సవం

- రాజ్యాధికారం కోసం బీసీలు ఉద్యమించాలి
- మండల కమిషన్ మొత్తం సిఫార్సులు అమలు చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రాజ్యాంగబద్ధంగా నియమించిన మండల కమిషన్ సిఫార్సులు పూర్తిగా అమలు చేయాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం యాదవ రాజ్యాధికార సాధన సమితి, బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బిందేశ్వర ప్రసాద్ మండల్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మిగతా 2లో

# కాంగ్రెస్, బీజేపీ రెండు ఢిల్లీ పార్టీలు దొందు దొందే

**మొదటి పేజి తరువాయి :**సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా హజరైన గులాబీ శ్రేణులనుద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ... ఢిల్లీకి మూటలు పంపి సీటు కాపాడుకునే వాళ్ళే ఆ పార్టీలకు కావాలన్నారు. ఈ 15 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల కు అన్యాయం జరిగిందన్నారు. అబద్దాల వునాధుల మీద నిర్మించిన కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో కుప్ప కూలిపోతుందని జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడి సాధించిన కేసీఆర్ మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తారని తెలిపారు. ఎన్నికలలో మంచినాయకులను గెలిపించుకుంటే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఒకసారి ఒక వ్యక్తి చేతిలో మోసపోతే తప్పు వారిదవు తుందని, రెండోసారి మోసపోతే మాత్రం తప్పు మనదే అవుతుందన్నారు.రేవంత్ రెడ్డి లాంటి మోసగాడిని గెలిపిస్తే తులం బంగారం కాదుగా, రోల్డ్ గోల్డ్ కూడా దొరకదని ఆయన ఎద్దేవా చేశారు.ఎట్లున్న తెలంగాణ ఎట్టయిం దో ప్రజలు ఒక్కసారి ఆలోచించుకోవాలని కేటీఆర్ సూచించారు. తెలంగాణపై మనోళ్ళ కున్న ప్రేమ, ఢిల్లీ పార్టీలకు ఉండబోదన్నారు. ఈ 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరని, సంతోషంగా ఉన్నది ఎవరంటే ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమేనన్నారు. ఆఖరికి కాంగ్రెస్ మంత్రులు కూడా సంతోషంగా లేనే లేరన్నా రు. ఈ నెల 27వ తేదీన వరంగల్ (ఎలుక తుర్తి)లో నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ళ రజతోత్సవ సభకు మల్కాజిగిరి నుంచి ప్రజలు భారీగా తరలి రావాలని పిలువునిచ్చారు.

**ఎమ్మెల్యే 'మర్రి'కి, 'కేటీఆర్' ప్రశంసలు...** మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి మంచి మనసున్న నాయకు డని బాగా పని చేస్తున్నారని కేటీఆర్ కితాబి చ్చారు. మీ ఎమ్మెల్యే, ప్రతిక్షణం నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉంటున్నా డని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమవుతుందని, మీ ఎమ్మెల్యే తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా ఏకంగా డ్రైనేజ్ కాలువలో కూర్చొని ధర్నా చేసి సమస్యను పరిష్కరించారని మర్రి రాజ శేఖర్ రెడ్డి పని తీరును అభినందించారు. అదే విధంగా మచ్చ బొల్లారం హిందూ శ్మశాన వాటికలో అక్రమంగా చెత్త డంపింగ్ యార్డు నిర్వహిస్తున్న సంఘటనలో ప్రజలతో కలిసి ఎమ్మెల్యే, చెత్తలోనే అయిదు గంటలు కూర్చు ని ధర్నా చేసి సమస్యను రాష్ట్ర వ్యాప్తంగా తెలియజేసి, చివరికి అక్రమ నిర్మాణాలను నిలిపివేసే విధంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడని నియోజకవర్గ సమస్యలపై తనదైన శైలిలో పోరాటం చేస్తూ, శాసన సభలో కూడా స్థానిక సమస్యల పై గళం వినిపిస్తున్న దమ్మున్న నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా తన బాధ్యతలను కంకణబద్ధుడై నిర్వహిస్తున్నాడని కేటీఆర్ కొనియాడారు.

**మల్కాజిగిరి సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ..** మల్కాజిగిరి నియోజకవర్గంలో నెలకున్న సమస్యల పరిష్కారానికి, సమగ్రాభివృాఎద్ధికి తాను రాజీ లేని పోరాటం చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. గత 15 నెలలుగా నియోజక వర్గంలోని ప్రతి సమస్య పై పూర్తి అవగాహనతో పరిష్కారానికి కృాఎషి చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ భూముల ను కబ్జా బారినుండి కాపాడగలిగామన్నారు. డిఫెన్స్, రైల్వే చక్ర బంధంలో ఉన్న మల్కాజి గిరి నియోజకవర్గాన్ని ట్రాఫిక్ సమస్య నుండి శాశ్వత విముక్తి కలిగిస్తానని, వాజ్ పేయి నగర్ రైల్వే క్రాసింగ్ వద్ద ఆర్ యుబి నిర్మాణా నికి రైల్వే శాఖ నుండి అధికారిక ఆమోదం లభించిందని, అలాగే ఆర్ కె పురం ఫ్లైఓవర్ పై అదనంగా నాలుగు లైన్ల పని త్వరలోనే ప్రారంభం అవుతుందని, మిగతా అన్ని రైల్వే సంబంధిత పనులు త్వరలోనే ప్రారంభిస్తా మని ఎమ్మెల్యే వివరించారు. ఈరోజు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ లో చేరిన ప్రతి ఒక్క రికి సముచితమైన స్థానం కలిపిస్తామని భరోసానిచ్చారు. **★భారీ ర్యాలీ..బీఆర్ఎస్ లో చేరిక....**అంతకు ముందు మల్కాజిగిరిలో గులాబీ దండు భారీ ర్యాలీ నిర్వహించి కేటీఆర్ కు గజమాలతో ఘన స్వాగతం పలికారు.మల్కాజిగిరి డివిజన్ నుండి హేమంత్ పటేల్, మిత్రబృాందం గోపాల్ సింగ్,(కాంగ్రెస్) బంటి మిత్రబృాఎందం (బీజేపీ), అల్వాల్ డివి జన్ నుండి అరవింద్ మిత్రబృాఎందం (కాంగ్రెస్), మౌలాలి డివి జన్ నుండి సునందరావు, (కాంగ్రెస్), వినాయక్ నగర్ డివిజన్ నుండి రాము (బిజెపి), గౌతంనగర్ డివిజన్ నుండి సీతాశంకర్ యాదవ్ (కాంగ్రెస్) తదితరులు కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు, ఎంబి సి మాజీ చైర్మన్ నందికం టి శ్రీధర్ రాగిడి లక్ష్మా రెడ్డి, మల్కాజిగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి, కార్పొరేటర్లు మేకల సునీతరాముయాద వ్, శాంతి శ్రీని వాస్ రెడ్డి, సబితా అనిల్ కిషో ర్, మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురాంరెడ్డి, కరంచంద్, జెఏసి వెంకన్న, మురుగేశ్, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్,ఖలీల్, మోనార్ భాగ్య నంద్, దుంబాల సత్తయ్య, ఆదినారాయణ, ఇబ్రహ్మీం, వంశీ ముదిరాజ్,బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ శైలేంధర్, దినేష్ కుమార్, హబీబుద్ధీన్,సాధిక్, బాలస్వామి, రాందాసు రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# వలస కులాలను తెచ్చి బీసీలపై అదనంగా రుద్దొద్దు

**మొదటి పేజి తరువాయి :** లేదని అన్నారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ కోటాతో బీసీల రిజర్వేషన్లను కొల్లగొడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లును తెచ్చి గవర్నర్ వద్ద పెండింగ్లో పెట్టారని చెప్పారు. తొలగించిన ఆంధ్ర బీసీ కులాలను తెలంగాణ బీసీ జాబితాలో చేర్చి బీసీల మధ్య చిచ్చు పెట్టొద్దని హెచ్చరించారు. తెలంగాణ బీసీ కమిషన్ ఈ రాష్ట్ర బీసీలకు అండగా ఉండాలి కానీ, ఆంధ్రా బీసీలకు అండగా నిలిచేందుకు ప్రయత్నిస్తుండడం సిగ్గుచేటుగా ఉందని విమర్శించారు. హైకోర్టు, సుప్రీం కోర్టులు సమంజసం కాదని చెప్పిన ప్రభుత్వం బీసీ కోటాలో చేర్చేందుకు ముందుకు పోవడం హాస్యాస్పదమన్నారు. బీసీ (ఏ )కులాల హక్కుల పరిరక్షణ సమితి జరిపే ఆందోళనకు బీసీ జేఏసీ అండగా నిలుస్తుందని ఆయన ప్రకటించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు రిటైర్డ్ ప్రొ. డా. భాగయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆంధ్ర బీసీలు కావాలా.. తెలంగాణ బీసీలు కావాలో తేల్చుకోవాలని సవాలు విసిరారు. తొలగించిన 27 కులాలను బీసీ జాబితాలో చేర్చి తెలంగాణ బీసీలకు అన్యాయం చేయొద్దని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు గడప శ్రీహరి, సలహాదారులు డాక్టర్ భయ్యా సాంబమూర్తి, పరమేశ్వరి, కిషన్, శ్రీనివాస్, ప్రొఫెసర్ సాంబయ్య, దుర్గారాణి తదితరులు పాల్గొన్నారు

## వధువులకు శుభవార్త: హైదరాబాద్‌లో తనిష్క్, డి బీర్స్ సహజ వజ్రాల సౌందర్య ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: టాటా గ్రూప్నకు చెందిన భారతదేశ అతిపెద్ద ఆభరణ బ్రాండ్ తనిష్క్, ప్రపంచంలోని ప్రముఖ వజ్రాల సంస్థ డి బీర్స్ కలిసి హైదరాబాద్లో ఒక ఆకర్షణీయ సాయంత్రాన్ని ఏర్పాటు చేశాయి. ఈ వేడుకలో తమ కస్టమర్లను సత్కరించాయి. హైదరాబాద్లో 5 లక్షల కుటుంబాలు తనిష్కో జీవనంలోని సంతోష క్షణాలను పంచుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రజలు తనిష్క్ను ఎల్లప్పుడూ ఆప్యాయంగా ఆదరించి, దీర్ఘకాల బంధాన్ని ఏర్పరిచారు. వేసవి వివాహ సీజన్ను స్వాగతిస్తూ, తనిష్క్ అరుదైన, అమూల్యమైన సహజ వజ్రాలతో తయారైన అందమైన ఆభరణాలను ప్రదర్శించింది. ఈ సందర్భంగా తనిష్క్, డి బీర్స్ కలిసి మైన్ టు మార్వెల్ అనే వజ్రాల ప్రదర్శనను ఆవిష్కరించాయి. ఈ ప్రదర్శన భూమి లోతుల్లో వజ్రం ఏర్పడిన క్షణం నుంచి అది అందమైన ఆభరణంగా మారే ప్రయాణాన్ని కళ్లకు కట్టింది. ఈ అనుభవం కస్టమర్లకు అత్యుత్తమ నాణ్యత గల వజ్రాల గురించి తెలియజేయడానికి, సేకరించిన వజ్రాలు, నైపుణ్యంతో తయారైన హస్తకళ, ఖచ్చితమైన డిజైన్లను హైలైట్ చేసింది. కస్టమర్లు డి బీర్స్ సింథ్డిటెక్ట్ సాంకేతికత ద్వారా సహజ వజ్రాలను గుర్తించే విధానాన్ని, తనిష్క్ లైట్ స్కోప్ ద్వారా వజ్రాల మెరుపును చూసే అవకాశం పొందారు. తనిష్క్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పేల్కీ చెరింగ్ మాట్లాడుతూ... దక్షిణ భారతదేశంలో బంగారం, వజ్రాలు వివాహ సంప్రదాయాల్లో ముఖ్యమైనవి. వేసవి వివాహ సీజన్లో కొత్త ఆభరణాలను పరిచ యం చేయడం ద్వారా, ప్రతి వధువు తన వ్యక్తి త్వాన్ని ప్రతిబింబించే ఆభరణాలను ఎంచుకునేలా ఆలోచనాత్మక డిజైన్లను రూపొందించాం. మా రివా వధువు ఆధునికత, సంప్రదాయాల సమ్మేళనంతన ఎంపికల్లో నమ్మకంతో, సంప్రదాయాలతో లోతైన బంధం కలిగి ఉంటుంది. ఆమె ఎన్నుకున్న ఆభరణం ఆమె నీడలా ఆమెతో ఉంటూ, రేపటి అందమైన జ్ఞాపకాలను సృాఎష్టిస్తుంది. హైదరాబాద్ మాకు అత్యంత ప్రియమైన నగరం. 5 లక్షల కుటుంబాలు మాపై నమ్మకం ఉంచి, తమ వధువులను అలంకరించే అవకాశాన్ని మాకు ఇచ్చాయి అన్నారు.

## ఘనంగా బీపీ మండల్ అవార్డుల ప్రధానోత్సవం

**మొదటి పేజి తరువాయి :**మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే కేవలం మూడు సిఫార్సులు మాత్రమే అమలు చేశారు. మిగతా 37 సిఫార్సులు అమలు చేయలేదని అన్నారు. ఈ దేశంలో బీసీలను బిచ్చగాళ్లు చేశారని ధ్వజమెత్తారు. 76 సంవత్సరాలగా గడిచిన ఈ కులాలకు రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామిక మాట ఇవ్వడం లేదన్నారు.కేంద్రంలోని 72 ప్రభుత్వ శాఖలలో, 245 ప్రభుత్వ రంగ సంస్థలలో 16 లక్షలు ఖాళీలు పెండింగ్లో పెడుతున్నారని తెలిపారు .పార్లమెంట్ లో బి.సి బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బి.సి లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి.ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలని కోరారు. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ ను తొలగించాలని, బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ తో బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కలలో బి.సి కులాల వారి లెక్కలు సేకరించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సి. కృాఎష్ణ యాదవ్, నీల వెంకటేష్, గ్రంథాలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్, బీసీ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, బేరి రామచందర్ యాదవ్, మోదీ రాందేవ్, పచ్చిపాలు రామకృాఎష్ణ, కట్ట లింగ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి





**మొదటి పేజి తరువాయి :**ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డా. బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహానీయులను స్మరిస్తూ డా. బి. ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో "సామాజిక సాధికారత ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు. పోరాడి సాధించిన హక్కులను కాపాడుకోవాలని సూచించారు. విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధమని, విద్యకు ఉండే విలువను రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆ రోజుల్లోనే గుర్తించారని పేర్కొన్నారు. సమాజాన్ని నిర్మించడానికి, చైతన్య పరచడానికి విద్యయే సరైన మార్గమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీ అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సి వచ్చినా తప్పకుండా అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యాప్తికి, పేదల అభ్యున్నతికి అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ చేస్తున్న కృషిని వివరించారు. పేదల అభివృద్ధికి పాటు పడుతున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి ఉందని, కొత్త భవనాలకు నిధులను కేటాయించిందని, ఆ నిధులను త్వరలో విడుదల చేసేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రిని విశ్వవిద్యాలయ బీసీ ఉద్యోగుల సంఘం ఉద్యోగులు మియా జానీ, విశ్వనాథ్ తదితరులు సన్మానం చేశారు.
ఆ తర్వాత విశ్వవిద్యాలయంలోని మినీ ఆడిటోరియంలో "డా. బాబాసాహెబ్ అంబేద్కర్" జీవితంపై ప్రత్యేక చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో గౌరవ అతిథిలుగా విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్.విజయ కృష్ణా రెడ్డి, పలు విభాగాల డైరక్టర్లు, డీన్లు, ప్రొ. సుధారాణి, ప్రొ. ఆనంద్ పవర్, ప్రొ. వడ్డాణం శ్రీనివాస్, ప్రొ.పల్లవీ కాబ్డే, ప్రొ. రవీంద్రనాథ్ సోలోమన్, ప్రొ. బోజు శ్రీనివాస్, ప్రొ. పి. వెంకట రమణ, ప్రొ. ఎన్ రజిని, డా. వై వెంకటేశ్వర్లు, డా. బానోత్ ధర్మా, డా. కె. కృష్ణా రెడ్డి, డా. రమాదేవి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతను దెబ్బతీస్తున్న తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు

**బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ**



హిమాయత్‌నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణలో కేసీఆర్ దశాబ్దం క్రితం తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి తెలంగాణ బీసీ జాబితాలో చేర్చవద్దని తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు బీసీల ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయని తొలగించిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం తన కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.. విద్యావంతులైన ప్రొఫెసర్ల వ్యాఖ్యలను సైతం తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. తోటి పేద బీసీ కులాల వారు ఉమ్మడి రాష్ట్రంలో గత 70 సం.ల నుండి తమతోపాటే నివసిస్తున్నారాన్న కనీస అవగాహన లేకపోవడం విచారకరమన్నారు. వారిపై పరుష పదజాలంతో మల్లన్న విరుచుకు పడడం సరికాదన్నారు. అధికారంలోకి రాగానే 26 బీసీ కులాలను తొలగించిన పేదల ద్రోహి కేసీఆర్ అని విమర్శించారు. కాంగ్రెస్ తన ఎన్నికల వాగ్దానంగా 26 బీసీ కులాలను అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి తెలంగాణ బీసీ లిస్టులో చేరుస్తామని హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్రం విడిపోతే బీసీలు ఎలా ఓసిలవుతారా ? అకస్మాత్తుగా వారు విద్యావంతులు, సాంఘికంగా ఉన్నతులు అయిపోతారా? అని ప్రశ్నించారు. 11 ఏళ్ల తర్వాత కూడా ఏపీ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో బీసీ లిస్టులో ఉన్న ఏ ఒక్క తెలంగాణ బీసీ కులాన్ని ఆంధ్రప్రదేశ్ బీసీ జాబితా నుండి ఇప్పటికీ తొలగించలేదనే విషయం మేధావులు గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 2021 హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 2023 అసెంబ్లీ, 2024 పార్లమెంట్ ఎన్నికల సభల్లో పలుమార్లు పలుచోట్ల ఈ తొలగించబడిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ లిస్టులో చేరుస్తామని వాగ్దానం చేశారని వెల్లడించారు. మే 20 24 లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పిస్తూ ఈ 26 బీసీ కులాలను తొలగించడం అవివేకం మరియు అన్యాయం అని కులగణన అయిన వెంటనే ఈ కులాలను తిరిగి తెలంగాణ బీసీ లిస్టులో కలుపుతామని హామీ ఇచ్చారు. తాము పేదవారై ఉండి తోటి పేదవారికి అన్యాయం చేయాలని చూడడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. 26 బీసీ కులాలను వెనువెంటనే తెలంగాణ బీసీ లిస్టులో కలిపి ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ తక్షణమే స్పందించాలని ఆళ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# నోవాటెల్ కన్వెన్షన్ సెంటర్‌లో 'టీచ్ ఫర్ చేంజ్' 2025 వార్షిక నిధుల సేకరణ



మాదాపూర్ మేజర్ న్యూస్ : టీచ్ ఫర్ చేంజ్ 2025 వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ లో వైభవంగా జరిగింది. లక్ష్మీ మంచు సమర్పించిన ఈ కార్యక్రమం మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో నిర్వహించబడింది. పేద పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడానికి, ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించబడింది. బాలీవుడ్ నటి రియా చక్రవర్తి షోస్టాపర్గా పాల్గొని, ఈ ఫ్యాషన్ షోకు ప్రత్యేక ఆకర్షణ అందించారు. ప్రఖ్యాత డిజైనర్ స్వాతి వెల్దండి రూపొందించిన అద్భుతమైన కలెక్షన్లు ప్రదర్శించబడ్డాయి, అలాగే ఆభరణాలు కూడా ఈ షోలో ప్రత్యేకంగా చూపించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీ మంచు మాట్లా డుతూ, ఈ కార్యక్రమం ఒక ఫ్యాషన్ షో కంటే ఎక్కువ. ఇది విద్య ద్వారా జీవితాలను మార్చే ఒక ఉద్యమం. మేము అత్యంత అవసరమైన పిల్లలకు మెరుగైన విద్యా అవకాశాలు అందించడంలో అనేక మంది పరిశ్రమ భాగస్వాముల మద్దతుతో ముందుకు సాగుతున్నాం అని అన్నారు. రియా చక్రవర్తి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం నాకు గొప్ప గౌరవం. విద్య ఒక పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ముఖ్యమైన భాగం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇతర పలువురు సినీ ప్రముఖులు, క్రీడాకారులు మరియు ఫ్యాషన్ రంగ ప్రముఖులు హాజరయ్యారు. నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ జనరల్ మేనేజర్ రూబిన్ చెరియన్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమంలో భాగస్వామ్యం చెయ్యడం గౌరవంగా భావిస్తున్నాం. సమాజంలో ప్రతి ఒక్కరి కోసం మెరుగైన భవిష్యత్తును కల్పించడానికి ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగుతున్నది అని చెప్పారు. ఈ కార్యక్రమం ఒక మరవురాని రాత్రిగా నిలిచింది, ప్రతిభావంతులైన ప్రముఖుల మద్దతుతో టీచ్ ఫర్ చేంజ్ యొక్క లక్ష్యాన్ని సాధించే దిశగా ఇది గొప్ప కృషిని తీసుకువచ్చింది.

# సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ వేడుకలో నగర అభివృద్ధికి కొత్త దిశ




మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరాన్ని మరో సిలికాన్ వ్యాలీలా తయారు చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హెచ్ ఐసీసీలో ఆదివారం సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ యాన్వల్ సెలబ్రేషన్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సైబరాబాద్ బిల్డర్ అసోసియేషన్ మొదటి జనరల్ బాడీ సమావేశానికి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్, కన్స్ట్రక్షన్ అభివృఎద్ధికి కట్టుబడి ఉందన్నారు. బిల్డర్స్ సమస్యల పరిష్కారానికి కృఎషి చేస్తామని, హైదరాబాద్ నగర అభివృఎద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరం భిన్న సంస్కృఎతులకు, సంప్రదాయాలకు నిలయం నగర అభివృఎద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృఎషి చేసిందన్నారు. ఇకపై కూడా నగరంలో మౌళిక వసతుల కల్పనతో పాటు అన్ని రంగాల అభివృఎద్ధి కోసం శాయశక్తులా కృఎషి చేస్తామని అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, కృఎష్ణా గోదావరి జలాలను నగరానికి తీసుకువచ్చిన ఘనత తమదేనని ఉత్తమ్ అన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం మెట్రో రెండో దశ పనులను మొదలు పెట్టనున్నట్టు వెల్లడించారు. పెట్టుబడులకు అనుకూలంగా ఫ్యూచర్ సిటీని తీసుకురావడంతో పాటు మూసీ వునర్వ్యవస్థీకరణ చేస్తున్నట్లు తెలిపారు. బిల్డర్స్ అందరికీ భరోసా కల్పిస్తున్నామని, నగరాన్ని మరింత అభివృఎద్ధి చేసే దిశగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యు. ఉదయ్ శేఖర్ తో పాటు సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. గెలాక్సీ డెంటల్ కేర్ ప్రారంభం.... గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన గెలాక్సీ హాస్పిటల్ ను ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహానికి పాలతో అభిషేకం చేసి నివాళులర్పించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ అంబేడ్కర్ విగ్రహానికి పాలతో అభిషేకం చేసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించిన కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మరియు భరత్ గౌడ్ మేకల సారంగపాణి, బండా కార్తీక్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, నాగేశ్వర్ రెడ్డి హరి అంబాల రాజేశ్వరరావు మేకల కీర్తి కిరణ్, శారద, నరేష్, భాస్కర్ గిరి, జి.వి. చంద్రశేఖర్, ప్రసాద్ .

## డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల శుద్ధి

**రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ అండర్‌పాస్ రోడ్ సమీపంలో ఉన్న డా. బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను, హస్తినాపురం చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో బిజెపి నాయకులు విగ్రహాల శుద్ధి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకురాలు రాణి రుద్రమదేవి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విగ్రహాలను నీటితో కడిగి శుద్ధిచేస్తు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేశారు. భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలను శుభ్రం చేసి సాయంత్రం దీపాలతో అలంకరించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. డా. బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగ ప్రీతికను చదివి భారతీయులుగా భారత రాజ్యాంగాన్ని పాటిస్తామని ప్రమాణం చేసే స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబిసి కార్పోరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి, బండారి భాస్కర్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, మునగాల హరీష్‌రెడ్డి, గుండె కిరణ్, మల్లేష్‌గౌడ్, కాటం క్రాంతిగౌడ్, నరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మంగళ్‌హాట్ గోడేఖబర్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ సంకట విమోచన్ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు వ్యాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని ఆలయ కమిటీవారు అందంగా విభిన్న పూలతో ముస్తాబు చేశారు. శనివారం ఉదయంనుంచే ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు రాజేందర్ జైస్వాల్ ఆలయానికి విచ్చేసి, స్వామివారి సేవలో తనవంతు సేవలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడి ఆలయం ప్రత్యేకత ఏమిటంటే, ఏవరైతే కష్టాలతో వచ్చి,స్వామివారికి మొరపెట్టుకుంటారో, వారి కష్టాలను తీర్చే స్వామివారుగా భక్తులకు ఎంతో విశ్వాసం .

IN THE COURT OF THE -HON'BLE Pr. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
O.S.NO. 248 OF 2025
Between:
Basarapu Narender & 2 others ...Plaintiffs
AND
The Abdullapurmet Tahasildar & Others ...Defendants
To
All concerned ...Defendants
NOTICE
Please take notice that the above named plaintiffs filed suit for declaration to declare that the plaintiffs are the sole legal heirs of the deceased LATE Smt. B.Nagamani, W/o. Late B.Prabhu., she died on 09-10-2021 in respect of the open Plot i.e. All that piece and parcel of open land bearing plot No. 27, admeasuring an area of 202 Sq.Yards or 168.88 Sq.Mtrs in Sy.No. 121 situated at Munaganoor Village, Hayathnagar Revenue Mandal, (Presently Abdullapurmet Mandal), under Munaganoor Gram Panchayat, Ranga Reddy District, SRO Vanasthalipuram, bounded as follows: North: Plot No.28, South : Plot No.26, East 30 ft.Wide Road West : Plot No.43 Here in after called the suit scheduled property. The above suit is posted to 08-05-2025 for appearance. Any persons intend to oppose the claim of the plaintiffs are here by summoned to appear either in person or through an advocate with your defense. If any at 10:30 a.m. on the above said date before the Hon'ble court, failing which the suit will be heard & decided exparte.
(By order of the Hon'ble court)
sd/- A. Ram Mohan, Advocate
Vanasthalipuram Hyderabad -70.
Cell No. 9849853426

# జర్నలిస్టుల సంఘాలపై అవగాహన లేని నాయకులుగా మరోసారి నిరుపించుకున్నారు

● దశాబ్దాల పాటు ఐజేయూలో పని చేసిన వారిని గుర్తుపట్టని స్థితిలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ● జిల్లా అధ్యక్షుడిగానైనా సంఘం ఆఫీసులో పరిచయం చేశారా.? ● ఒకసారి గత కమిటీలో పనిచేసిన వారి వివరాలు తెలుసుకోవాలి ● సీనియర్ జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే (ఐజేయు)కి రాజీనామ చేసిన రఘుపతి, గణేష్





ఎల్బీనగర్, మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల సమస్యలు, జర్నలిస్టు సంఘాల గురించి కనీసం అవగాహన లేనివ్యక్తులు టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా చెలమణి అవుతూ... జర్నలిస్టు సంఘాల పట్ల ఆనాలోచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సీనియర్ జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) కి ఇటీవల రాజీనామ చేసిన రఘుపతి, గణేష్ తదితరులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా తామేనని చెప్పుకుంటున్న వ్యక్తులు తమపై చేసిన వాఖ్యలతో... జర్నలిస్టు సంఘాలతో వారికున్న సంబంధాలు యేపాటివో స్పష్టమైందన్నారు. జిల్లా అధ్యక్ష స్థాయికి చేరుకున్న వ్యక్తి ఒకసారి గత కమిటీ నాయకుల వివరాలను ఇప్పటికైనా సంఘం కార్యాలయం నుంచి తెప్పించుకొని చూసుకోవాలని గుర్తు చేశారు. పెద్దల మెప్పుతో పదవి పొందిన వారికి సంఘంలోని సభ్యులు, కమిటీలో పనిచేసిన వారు ఎలా తెలుస్తారని విమర్శించారు. వ్యవస్థగా నడవాల్సిన సంఘం ఒకరిద్దరు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందనే ఆవేదనతోనే జర్నలిస్టులంతా ఆ సంఘానికి దూరమవుతున్నారని, భవిష్యత్తులో ఇంకా చాలామంది దూరమయ్యేది ఉందన్నారు. ఎలాగోలా అధ్యక్ష పదవిలోకి వచ్చి నెలరోజులు పూర్తి చేసుకున్న మీమ్మల్ని ఇప్పటికైనా యూనియన్ ఆఫీసు మెట్లు ఎక్కనించారా..? ఒకసారి చెక్ చేసుకోవాలని హితువు పలికారు. యూనియన్ కార్యాలయంలోకి గనక నిన్ను రానిస్తే... ఒకసారి రంగారెడ్డి జిల్లా పాత కమిటీల నియామకం, జిల్లాలోని మండలాల కమిటీల ఎంపిక తీరు, అందులోని సభ్యుల వివరాలు, ఇటీవల సంఘాన్ని వదిలిన వారు యూనియన్ పిలువుమేరకు చేసిన పోరాటాల వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. మేమంతా రోడ్లపై ధర్నాలు చేసేటప్పుడు మీరెక్కడున్నారో ఒకసారి గుర్తు తెచ్చుకుంటే అంతా మీకే అర్థమవుతుందని హితువుపలికారు. మీరు చేసిన వ్యాఖ్యలే సంఘంపై అవగాహన లేనిది ఎవ్వరికో జర్నలిస్టు లోకానికి అర్థమవుతుందని గుర్తు చేశారు.

## శిల్పారామంలో అలరించిన

# నాట్యశోభితం నృత్య ప్రదర్శన





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో పద్మశ్రీ శోభానాయుడు స్మృఎత్యర్థం శిష్య బృఎందం నాట్యశోభితం నృఎత్య ప్రదర్శనను అర్పించారు. గణేశా కౌతం, శ్రీ విఘ్నారాజం భజే, కొలువై తివారంగా సాయి, వచ్చెను అలువేలు మంగా, హిందోళ తిల్లాన, మామవతు శ్రీ సరస్వతి, భవాని భుజంగ, శంకర శ్రీగిరి, శివాష్టకం, మండూక శబ్దం, రాగేశ్వరి, తిల్లాన, నందనందన గోపాల , శుభోదయం, జతిస్వరం, వంరకత వంణి వంయం మొదలైన అంశాలను పీబీ కృఎష్ణ భారతి, బసవ లావణ్య, ఉష కిరణ్, ఉష గోటేటి, శ్రీమతి విజయ శాస్త్రి, శోభా గోవు, సంగీత రామకృఎష్ణ, పూర్ణిమ దాసరి, సాగరిక నాయుడు మొదలైన శోభానాయుడు శిష్య బృఎందం వారి శిష్యలు ప్రదర్శించారు. నాట్య గురువులు పద్మశ్రీ పద్మజ రెడ్డి, డాక్టర్ రమాదేవి, విచ్చేసి కళాకారులను అభినందించారు. శ్వేతా ప్రసాద్, జయకుమార ఆచార్య లు, సురభి రఘునాథ్ లు కళా సత్కారం చేశారు.

# బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా అడ్వెంచర్ కార్నివాల్

## విద్యార్థులకు విద్యతో పాటు వినోద కార్యక్రమాలు కూడా అవసరం

## బచ్‌పన్ అకాడమిక్స్ డైరెక్టర్స్ కె. శ్రీకాంత్‌రెడ్డి, కె. రూపారెడ్డి






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో అడ్వెంచర్ కార్నివాల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బచ్‌పన్ అకాడమిక్స్ రీజనల్ డైరెక్టర్స్ కె. శ్రీ కాంత్‌రెడ్డి, శ్రీ మతి కె. రూపారెడ్డి, రీజనల్ ఆపరేషన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ కె. కౌశిక్‌రెడ్డి, రీజనల్ అకాడమిక్ కో ఆర్డినేటర్ జి. సునిత, రీజనల్ ఆఫీస్ బృందం, వనస్థలిపురం బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. కల్పవల్లి లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ విధ్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి వినూత్న తరహా వినోద కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో ఉల్లాసం, ఉత్సాహంతో పాటు మనో వికాసాన్ని పెంచుతాయని, పిల్లలకు ఒక ఆట విడుపుగా ఉంటాయని తెలిపారు. బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు విధ్యార్థుల అభిరుచులకు అనుగుణంగా అన్ని రంగాల్లో సరైన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. మారుతున్న సాంతికేత విద్యకనుగుణంగా బచ్‌పన్‌లో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మిన్ బృందంతో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అడ్వెంచర్ కార్నివాల్‌కు విచ్చేసిన విధ్యార్థినీ, విధ్యార్థులు, వారి తల్లిదండ్రులు, అతిధులతో పిల్లల ఆట పాటలు, కేరింతలతో ఈ వేడుకలు అంబరాన్నంటాయి.

## హనుమాన్ జయంతి ఊరేగింపు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేనా పార్టీ ఎమ్మెల్యే సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని శనివారం బాగ్‌లింగంపలి చౌరస్తా స్ట్రీట్ నెం.4 ప్రక్కనగల విద్యుత్ కార్యాలయం సమీపంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండవ వార్షికోత్సవ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు వాకిటి బాల్‌రాజ్,ఏ. అమర్‌నాథ్,సి.శ్రీశైలం,ఉమా మహేష్,పరశురామ్,వినోద్, రవీంధ్ర,నరేంద్ర,రాజు నాయక్,ఎం.శంకర్,సుధాకర్, మహేష్,నానీ, విష్ణు,రాహుల్,కిరణ్,గంగాధర్,సీను,కుమార్, మోహన్,సుదర్శన్,వర్మ,రవి,రమేష్,సీను, ముస్తఫా,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేనా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పి. గన్నవరం నియోజకవర్గం ఏమ్మెల్యే సత్యనారాయణ పాల్గొని హనుమాన్ జయంతి ఊరేగింపు కార్యక్రమాన్ని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ,ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ సేవకుడు,నిర్వాహకులు వాకిటి బాల్‌రాజ్ ప్రత్యేకంగా ఏమ్మెల్యే సత్యనారాయణ శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులందరికి తీర్థ,ప్రసాదాలను పంపిణీ చేశారు.

# అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తా

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : కూకట్ పల్లి నియోజకవర్గ ప్రశాంత్ నగర్ లోని రాజస్థాన్ కి చెందిన చిన్న తరహా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం అత్యధికంగా అన్నిటికీ టాక్స్ లు విపరీతంగా పెంచిందని ముఖ్యంగా మున్సిపల్ టాక్స్ మూడు రెట్లు అధికంగా పెంచారని.. ఏమన్నా అడుగుతుంటే లంచాలు డిమాండ్ చేస్తున్నారని...దీంతో వ్యాపారాలు నిర్వహించుకోవడం చాలా కష్టతరమవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం కలిసి సమస్యను తెలిపారు..ఈ సందర్భంగా వారికి అండగా ఉండేందుకు ఆదివారం కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతం లోని వారి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీరు ధైర్యంగా ఉండాలని ఇక్కడున్న వారంతా తెలంగాణ ప్రాంతానికి చెందిన వారేనని అన్నారు.. మీ సమస్యలపై కచ్చితంగా పోరాడి మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు... అన్ని విభాగాల అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, చిన్న తరహా పరిశ్రమ పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు..

# ఆగస్టు 25 నుంచి రాష్ట్రంలో బీపీ మండల్ ఉద్యమం ప్రారంభం



- బీపీ మండల్ సూచించిన 40 సిఫారసులను అమలు చేయాలి
- బీసీలపై కాంగ్రెస్ పార్టీకి కపట ప్రేమ
- బీసీ కులాల వ్యతిరేక పార్టీగా బిజెపి పార్టీ మారింది
- కాంగ్రెస్ పార్టీకి బీసీల ప్రేమ ఉంటే రాష్ట్రంలో బీసీని సీఎం చేయాలి
- రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు 9 మంత్రి పదవులు ఇవ్వాలి
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
- బీసీ జన చైతన్య వేదిక & మండల్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ ( బిందేశ్వర ప్రసాద్) మండల్ సూచించిన 40 సిఫారసులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని బీసీ జన చైతన్య వేదిక %డ% మండల ఆశయ సాధన సమితి (ఎం ఏ ఎస్ ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ జన చైతన్య వేదిక %డ% మండల్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీపీ మండల్ 43వ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.. బీపీ మండల్ జయంతిని పురస్కరించుకొని ఆగస్ట్ 25 ,2025 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండల్ రథయాత్ర ప్రారంభిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో మండల్ ఉద్యమం రాబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రి చేసే వరకు ఉద్యమం చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల నిజమైన ప్రేమ ఉంటే రాష్ట్రంలో బీసీలకు 9 మంత్రి పదవులు, ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ బీసీ కులాల వ్యతిరేక పార్టీగా మారిందన్నారు.10 శాతం లేని అగ్రవర్ణ పేదల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చి బీసీలను బీజేపీ పార్టీ మోసం చేసిందన్నారు. దేశంలో 60 శాతం పైగా ఉన్న బీసీ జనాభా కు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం దురదృష్టకరమన్నారు.బీపీ మండల్ జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకంలో చేర్చాలన్నారు. బిపి మండల్ వర్ధంతి, జయంతిలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. బీపి మండల్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.దేశంలో బీపీ మండల్ ఉద్యమం ద్వారానే బీసీ ప్రజల బ్రతుకులు మారాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసే వరకు బీపి మండల్ ఆశయ సాధన సమితి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు దాసురామ్ నాయక్, బీసీ జన చైతన్య రాష్ట్ర అధ్యక్షుడు బక్కన్న యాదవ్,ప్రధాన కార్యదర్శి పెంట రమేష్,ప్రచార కార్యదర్శి అనిల్,తెలంగాణ మండల్ ఆర్మీ శివ శంకర్ యాదవ్,సుబ్బయ్య, ఆర్ జె డీ పార్టీ నాయకులు శోభా యాదవ్,రాములు యాదవ్,బీసీ జన చైతన్య వేదిక నాయకులు శ్రీనివాస్ యాదవ్,పెద్దన్న యాదవ్ ,గోపాల్, బీసీ జన చైతన్య వేదిక, మండల్ ఆశయ సాధన సమితి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## రామదాసు సాహితీ సంస్థ ద్వితీయ వార్షికోత్సవం




ముషీరాబాద్ న్యూస్ : రామదాసు సాహితీ కళా సేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ డీసీపీ తేజావత్ రామదాసు ప్రముఖ కవులు డా. వి.డి. రాజగోపాల్ , రామకృష్ణ చంద్రమౌళి గంటా మనోహర్ రెడ్డి రాధ కుసుమ హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

రెండు సంవత్సరాలుగా లాభాపేక్ష లేకుండా ఎంతో మంది కవులను ప్రోత్సహిస్తూ సంస్థ చేస్తున్న కృషిని ముఖ్య అతిథులు అభినందించారు. ఇప్పటివరకు సంస్థ తరపున 22 పుస్తకాలు ప్రచురించగా, "రామదూత సాహితీ క్షేత్రం"ను స్థాపించి గత ఎనిమిది నెలలుగా %వ%-వారపత్రికను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షులు దూత రామకోటేశ్వరరావు తెలియజేశారు.ఈ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా 69 మందికి ప్రతిష్టాత్మక బిరుదుల ప్రదానం నిర్వహించడంతో పాటు, ఆ వివరాలన్నీ ప్రత్యేక పుస్తక రూపంలో తీసుకువచ్చారు. అంతేకాక, సంస్థ అధ్యక్షులైన దూత రామకోటేశ్వరరావు రచించిన "నాన్న బ్రో" అనే కథానికను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కవిసమ్మేళనం, సన్మాన కార్యక్రమాలతో కూడిన ఈ వేడుక కళాభిమానులను, కవులని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భీమా శ్రీనివాసరావు, డా. రవీంద్రబాబు అరవా, మోటూరి నారాయణరావు, ఎం.వి. చంద్రశేఖరరావు, గజవెల్లి సత్యనారాయణ స్వామి, మోదేపల్లి శీనమ్మ, దూత రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తొంభై మందికి పైగా కవులు ఈ సందర్భంగా పాల్గొనడం విశేషం.

## అందరి సహకారంతో మౌలాలి డివిజన్ అభివృద్ధి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజలు అందరి సహకారంతో మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్ కె హౌసింగ్ సొసైటీ లో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసినం దుకు ఆదివారం ఆ కాలనీవాసులు మౌలాలి కార్పొరేటర్ దంపతులను పూలమాల, శాలు వాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మౌలాలిలో ఎన్నో సంవత్సరాలుగా అభివృ ద్ధికి నోచుకోని కాలనీలలో తన హయంలో ఈ నాలుగున్నర ఏళ్ళపాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు.మౌలాలి డివిజన్ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తేలేదని ఆమె స్పష్టం చేశారు.



అంతకు ముందు కాలనీ ప్రెసిడెంట్ పోశెట్టి మాట్లాడు తూ..మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గా సునీతశేఖర్ యాదవ్ గెలిచిన తర్వాతనే, తమ కాలనీలో రోడ్లు డ్రైనేజీలు పనులు జరిగాయని తెలిపారు. ఇటీవల నిర్మించిన 3 రోడ్లతో పాటు అంతకు ముందు 4 నాలుగు రోడ్లు కార్పొరేటర్ వేయించారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ ప్రెసి డెంట్ శివగౌడ్, కాలనీ ప్రెసిడెంట్ పోశెట్టి, సెక్ర టరీ సుధాకర్, సత్య నారాయణ, రాధా బా యి, సుజాత, అరుణ, రూప, రంగారావు మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట లోని పంచశీల స్కూల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మూసాపేట లోని అభినందన గ్రాండ్ హొటల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2007-2008 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు అనాటి ఉపాధ్యాయులతో విద్యార్థులు అందరూ కలిసి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ విద్యార్థులు ఇంకా మంచి స్థాయికి చేరుకొని, కుటుంబంతో సంతోషంగా ఉండాలని ఉపాధ్యాయులు దీవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, వైస్ చైర్మన్ అనిత, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ప్రసాద్, సంతోష్, శాలిని, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా మేడ్చల్ జిల్లా కమిటీ ఎన్నిక

- అధ్యక్షులు గా శ్రీకాంత్ రెడ్డి - ప్రధాన కార్యదర్శిగా బిర్రు ఆంజనేయులు - కోశాధికారి గా గిరిబాబుల నియామకం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఆదివారం శామీర్ పేట లో జరిగిన ఒక కార్య క్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాప్రా మండలం కు చెందిన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా మేడ్చల్ చెం దిన గిరిబాబు లను ఎన్నుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, గౌనె హనుమంత్ రెడ్డి, రాంనర్సయ్య లు హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లా లోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శి, కోశా ధికారులు ఎన్నికల సమావేశం లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చలు జరిపిన ఎన్నికల అధికారులు జిల్లా నూతన కమిటీని ఏక గ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం పై నిరం తరం పాటు పడతా మన్నారు. మునుముందు మన ముందు ఎన్నో సమస్యలు ఎదురు కాబో తు న్నాయని స్పష్టం చేశారు. వాటన్నిటిని సమర్థ వంతంగా ఎదుర్కొ నేందుకు సంఘటితంగా ఉం డాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కరస్పాం డెంట్లు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారు లుగా రాంచందర్, రాంరెడ్డి, సత్యారెడ్డి లు వ్యవహారించారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



నల్లకుంట, మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం రాత్రి న్యూ నల్లకుంట లోని నర్సింహ్మాబస్తీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాం లో హనుమంతుడికి పలు విశేష పూజలు నిర్వహించారు.స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఆరాధించారు.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిపారు.ఈ కార్యక్రమంలో నర్సింహా బస్తీ కార్యదర్శి శ్రీనివాస్, స్థానిక జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు, మహేందర్, లక్ష్మన్, ప్రేమ్, నర్సింగ్ రావు,శివ, మనీష్,శరత్ పలువురు యువకులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
14 ఏప్రిల్ 2025

# రాష్ట్రంలో బిపి మండల్ ఉద్యమం ప్రారంభం

● బి.సిలపై కాంగ్రెస్ పార్టీ ది కపట ప్రేమ ● బిసి కులాల వ్యతిరేక పార్టీగా బిజెపి మారింది ● కాంగ్రెస్ పార్టీకి బిసిలపై ప్రేమ ఉంటే రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రిని చేయాలి ● రాష్ట్ర మంత్రి వర్గంలో బిసిలకు 9 మంత్రి పదవులు ఇవ్వాలి ● కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి ● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిపి మండల్ సూచించిన 40 సిఫారసులను అమలు చయాలి ● బిసి జన చైతన్య వేదిక, మండల్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అద్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండ ల్ (బిందేశ్వర్ ప్రసాద్ ) మండల్ సూచించిన 40 సిఫారసులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని బిసి జన చైతన్య వేదిక, మండల్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. బిసి జన చైతన్య వేదిక, మండల్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిపి మండల్ 43వ వర్ధంతి సభలో అజయ్ కుమార్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బిపి మండల్ జయంతిని పురస్కరించుకొని ఆగష్టు 25 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండల్ రథయాత్ర ప్రారంభిస్తు న్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో మండల్ ఉద్యమం రాబోతుందన్నారు. ఈ ఉద్యమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కులాల ప్రజలను కలుపుకొని తెలంగాణ రాష్ట్రంలో బిసిని ముఖ్యమంత్రి చేసే వరకు ఉద్యమం కొనాసగుతుందని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి బిసి పట్ల నిజమైన ప్రేమ ఉంటే రాష్ట్రంలో బిసిలకు 9 మంత్రి పదవులు, ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బిసి కులాల వ్యతిరేక పార్టీగా మారిందన్నారు. 10 శాతం లేని అగ్రవర్ణ పేదల కోసం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు తెచ్చి బిసిలను బిజెపి మోసం చేసిందని డా.అజయ్‌కుమార్ యాదవ్ విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కూడా 60 శాతం పైగా ఉన్న బిసి జనాభాకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేక పోవడం దురదృష్టకరమన్నారు. బిపి మండల్ జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని, బిపి మండల్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంల బిసి కులాలకు చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసే వరకు బిపి మండల్ ఆశయ సాధన సమితి నిరంతరం పోరాటం చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు దాసురామ్‌నాయక్, బిసి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బక్కన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి పెంట రమేష్, ప్రచార కార్యదర్శి అనిల్, తెలంగాణ మండల్ ఆర్మీ శివ శంకర్ యాదవ్, సుబ్బయ్య, ఆర్‌జెడి పార్టీ నాయకులు శోభా యాదవ్, రాములు యాదవ్, బిసి జన చైతన్య వేదిక నాయకులు శ్రీనివాస్‌యాదవ్, పెద్దన్నయాదవ్, గోపాల్, బిసి జన చైతన్య వేదిక, మండల్ ఆశయ సాధన సమితి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన శ్రీవీర్ హనుమాన్ విజయ్ శోభయాత్ర-సి.వి.ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హనుమాన్ జయంతి సందర్భంగా గౌలిగూడలోని శ్రీరామ మందిరంనుంచి ప్రారంభం అయిన శ్రీ వీర్ హనుమాన్ విజయ్ శోభయాత్ర శనివారంరాత్రి ప్రశాంత వాతావరణంలో ముగిసిందని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. యాత్ర ప్రారంభంలో నగర పోలీస్ కమీషనర్ ఇతర ఉన్నతాధికారులతోకల్సి క్షేత్రస్థాయిలో పర్యటించి,ప్రధాన ఊరేగింపు సరియైన సమయంలో బయలుదేరడంతో యాత్ర నిర్వాహకులతో సమన్వయంతో పూర్తి ఏర్పాట్లు చేపట్టడంవల్లనే, శోభయాత్ర ప్రశాంతంగా ముగిసిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని,ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, శ్రీరామ నవమి శోభయాత్రకు నగర ప్రజలు ,భక్తులు, నిర్వాహకుల సహకారంతో శోభయాత్ర ప్రశాంతంగా ముగిసిందని,అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. హనుమాన్ విజయ్ యాత్ర నిర్వాహకులతో,ఇతర మత పెద్దల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, రాచకొండ,సైబరాబాద్,హైదరాబాద్ పోలీస్ కమీషరేట్ పరిధిలోని విజయయాత్రలు ముందుగాను బయలుదేరి గౌలిగూడ ప్రధాన ఊరేగింపులో చేరినవని, హైదరాబాద్ నగర పరిధిలోని కొన్ని సమస్యాత్మ,ఇతర మత ప్రార్తనల స్థలాలవద్ద ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా మందస్తు చర్యగా వి.హెచ్.పి.,బజరంగ్ దళ్,ఇతర మత పెద్దలతో మాట్లాడి స్థానిక డి.సి.పి. అధికారుల నేతృత్వంలో ఊరేగింపు ప్రశాంతంగా ముగిసిందన్నారు. శ్రీవీర హనుమాన్ విజయ్ యాత్రను నగర పోలీస్ కమీషనరేట్‌లోని కమాండ్ కంట్రోల్‌లోని బిల్డింగ్‌నుంచి సి.సి.కెమెరా,డ్రోన్ కెమెరా,జాయింట్ కమాండ్ కంట్రల్‌లద్వారా శాంతిభద్రతలను పర్యవేక్షించడం జరిగిందని నగర కమీషనర్ తెలిపారు. విజయ్ యాత్రలో నగర పోలీసుల తరపున 17వేల మంది పోలీసులు, అదనంగా సాయుధ బలగాలతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. జంజారహిల్స్‌లోని ఐసిసిసి భవనంనుంచి జాయింట్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసి,ఇందులోనే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అయిన బల్దియా,ఆర్. అండ్ బి.,ఫైర్ సర్వీసెస్, ఏలక్ట్రిసిటీ,రవాణా, జలమండలి, ఈ.ఎం.ఆర్.ఐ.,టిజిఆర్టీసి,వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన సీనియర్ అధికారులుకల్సి కమాండ్ కంట్రోల్ ద్వారా విజయ్ యాత్రను పర్యవేక్షించి, ఏక్కడైనా ఇబ్బందులు కలిగిన అన్ని శాఖల సమన్వయంతో సమస్యను సత్వరమే పరిష్కారంచేసి,యాత్ర ప్రశాంత వాతావరణంలో ముగిసేవిధంగా తమవంతు కృషిచేసినట్లు ఆయన తెలిపారు.

## అంగరంగ వైభవంగా ముగిసిన జియాగూడ ఇమాంపురాలోని శ్రీవీర హనుమాన్ దేవాలయంలో శ్రీహనుమాన్ జయంతి వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపు రాలోని చారిత్రాత్మకమైన శ్రీ వీర హనుమాన్ దేవాలయంలో శనివారం శ్రీహనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా ఆలయ ధర్మకర్త శిల్వర్ బజరంగ్,ఆలయ ప్రధాన అర్చకులు శృంగా రం నర్సింహ్మాచార్యులు(చిన్నస్వామి)ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందరగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేకంగా ఉదయం సుప్రభాత సేవ మంగళఘోష ,సభానుజ్ఞ, విష్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం, కంకణ ధారణ ,అభిషేకం,అలంకారం,ఆరాధన, సహస్త్రనామా ర్చన,నివేదన, హారతి,మంత్రపుష్పాంజలి,తీర్థ,ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉదయం 6.00 గంటలనుంచి మధ్యాహ్నం2.00 గంటలవర కు,తిరిగి మధ్యాహ్నం3.00 గంటలనుంచి రాత్రి 10.00 గంటలవరకు భక్తులందరికి తీర్థ,ప్రసాద వితరణతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శిల్వర్ బజరంగ్,ఆలయ ప్రధాన అర్చకులు శృంగారం నర్సింహ్మాచార్యులు(చిన్నస్వామి) మాట్లాడుతూ ఇక్కడి ఆలయానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఇక్కడి స్వామివారిని భక్తులు మనసారా,ఏలాంటి కల్మాషం లేకుండా స్వామివారిని ప్రార్థిస్తే, కష్టాలన్ని తీరడమేగాక, కోరిన కోర్కెలు తీరుతాయని, కోర్కెలు తీరిన తర్వాత భక్తులే ఆలయానికివిచ్చేసి, తమ మొక్కుబడులను చెల్లించుకుంటారని వారు పేర్కొన్నారు. ప్రతి ఏటా శ్రీహనుమాన్ జయంతి వేడుకలను పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నామని, ఇక్కడి స్వామివారిని దర్శించుకునేందుకు జియాగూడ నుంచేయేగాక, ఇతర ప్రాంతాలనుంచికూడ భక్తులు వచ్చి,స్వామివారిని దర్శించుకుంటారని వారు తెలిపారు. శ్రీహనుమాన్ జయంతి వేడుకలకు సహకరించిన దాతలకు, స్థానిక పోలీసులకు,వాలంటీర్లకు,భక్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు.

## శ్రీ ధర్మశాస్త్ర సంకీర్తన భక్త సమాజం ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : హరిహర సుతుడు, దేవ దేవుడు శ్రీ అయ్యప్ప స్వామి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మల్కాజిగిరి చౌరస్తాలో శ్రీ ధర్మ శాస్త్ర భక్త సమాజం ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ చేశారు. అన్నప్రసాదం పంపిణికి ముందు గురుస్వాములు కాశీనాథ్, భాస్కర్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 2,000 మందికి భోజన పొట్లాలను అందించారు.ఈ కార్యక్ర మంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొని, అన్న ప్రసాదం పంపిణీ చేసి, తమిళలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసినాథ్, భాస్కర్,గణేష్, సుబ్రహ్మణ్యం, అరుణ్, ప్రకాష్, శ్రీకాంత్, జోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం శుద్ధి



హయత్ నగర్, మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం ఎల్బీనగర్ అండర్పాస్ రోడ్ సమీపంలో ఉన్న డా బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నేతృఎత్వంలో ముఖ్య అతిథులుగా బిజెపి నాయకురాలు రాణీ రుదమ్రదేవి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి కార్యకర్తలతో కలిసి విగ్రహాలను నీటితో కడిగి శుద్ధి చేస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బండారి భాస్కర్, మునగాల హరీష్ రెడ్డి, గుండె కిరణ్ కుమార్, నరేష్ యాదవ్, యంజాల జగన్, భీమనపల్లి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఉప్పల దంపతులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: నాగోల్ డివిజన్లోని జయపురి కాలనీలో నువ్వుల బండ లో గల బంగారం మైసమ్మ ఆలయంలో జరిగిన కళ్యాణ వేడుకల్లో టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, స్వప్న దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి వడి బియ్యం, వస్తే మెట్టెలు, గాజులు అందజేశారు. కార్యక్రమంలో చంద్రకళ, సురేష్, మహేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర




హయత్ నగర్, మేజర్ న్యూస్: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ పారడైజ్ హోమ్స్ సి ఎస్ ఆర్ కాలనీ వారి ఆధ్వర్యంలో శనివారం రాత్ర శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటిజంపై ప్రతి ఒక్కరు అవగాహన ఉండాలి : దివీస్ ఎండి డాక్టర్ మురళి




సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఆటిజం(బుద్ధిమాంద్యం) వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని,. సరైన సమయంలో గుర్తించడం, సరైన చికిత్సలు అందించడం ద్వారా దీన్ని అధిగమించవచ్చునని దివీస్ ల్యాబరేటరీస్ సంస్థ ఎండి డాక్టర్ మురళీ కే. దివీ అన్నారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద దివీస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్, ఫెర్నాండేజ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ సంయుక్తంగా ఆటిజం అవగాహన నడకను నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఆటిజంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి వారిని సాధారణ పిల్లల మాదిరిగా మార్చేందుకు తాము పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ నెలను ఆటిజం అవగాహన మాసంగా జరుపుకుంటున్నారని కూడా ఆటిజం పై రోజురోజుకు అవగాహన పెరుగుతూ వస్తోందని దివీస్ డైరెక్టర్ నీలిమా దివి అన్నారు. తాజా అధ్యయనాల ప్రకారం, ప్రతి 68 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం లక్షణాలు కనిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుందని ఫెర్నాండేజ్ డాక్టర్ ప్రమోద్ తెలిపారు. ఆటిజంపై తాము గత అయిదు సంవత్సరాలుగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివీస్ సంస్థకు చెందిన సుమారు 200 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ ఉపాధ్యక్షులు ప్రకాశ్ దివీ, మధు బాబు, జీఎంలు సుబ్బారావు, బి. వర ప్రసాద్, జె. మనోరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని వెదజల్లుతున్న రసాయనిక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని నిరసన

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బొల్లారం కాజిపల్లి బొంతపల్లి పాస మైలారం మొదలగు పారిశ్రామిక వాడలలో ఉన్నటువంటి రసాయనిక పరిశ్రమల నుంచి నిబంధనలకు విరుద్ధంగా వెదజల్లుతున్నటువంటి కాలుష్యంపై పలు కాలనీవాసులతో కలిసి హరితహారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బిజెపి మల్కాజ్గిరి కౌన్సిల్ సభ్యులు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, బొల్లారం మున్సిపాలిటీ లలో నివసిస్తున్న ప్రజల యొక్క ఆరోగ్యం ప్రమాణాలు రోజురోజుకీ క్షీణిస్తున్నందున పిసిబి అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మార్చి 9న ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి మార్చి 15వ తారీఖున పిసిబి అధికారులకు ప్రజల సంతకాలతో మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. దానికి పిసిబి అధికారులు ఇచ్చినటువంటి ఈ క్రింది వాగ్దానాలను నెరవేర్చటంలో విఫలమైనందున దానికి నిరసనగా బాచుపల్లి మల్లంపేట్ బొల్లారం కూడలిలో నిరసన తెలియజేసామని అన్నారు. 24%ఇ%7 పెట్రోలింగ్ ద్వారా గస్తీ నిర్వహిస్తామని బాధ్యులను పట్టుకొని శిక్షిస్తామని, తనిఖీ లో దొరికిన పరిశ్రమల మీద కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలకు విరుద్ధంగా కాలుష్యం వెదజల్లుతున్న ఫ్యాక్టరీల జాబితాను విడుదల చేస్తామని, వాటిని తరలించడానికి చర్యలు చేపడతామని వాగ్దానం చేసి ఇప్పటివరకు




ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, లేనియెడల ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ లీఫ్, ప్రణీత్ జేమ్స్, భావన జి.ఎల్.సి , పీవీఆర్ హిరిజ్ మీడోస్, క్రాంతి నగర్ కాలనీ, హరితవనం కాలనీ, కె ఆర్ సి ఆర్ కాలనీ శ్రీహమ్స్ కాలనీ , రేణుక ఎల్లమ్మ కాలనీ నందనవనం కాలనీ, ప్రనీత్ జనిత్, ప్రణీత్ ప్రణవ్ యాంటీలియా, ప్రణీత్ ఎంక్లేవ్, ప్రణీత్ టౌన్ స్క్వేర్, బ్లాక్ డైమండ్ కాలనీ వాసులు, ప్రతినిధులు హాజరయ్యారు.

# బిజెపి రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుంది : కూన శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ :బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా 26, 30, 31, 32, 33వ వార్డులలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానపరిచినట్లే అని అన్నారు. బిజెపి అసమర్ధ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో బస్తి నుండి బజారు వరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. డివిజన్ స్థాయి, మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎమ్ సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు, రజక సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నవ్య, జగదీష్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్, శ్రీనివాసరావు, యువ కిరణ్ రెడ్డి, నాగిరెడ్డి, సాయికుమార్, వర్మ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన శ్రీరామోజు శివ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న ను సుదగాని హరి శంకర్ గౌడ్ (బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ ) బోడుప్పల్ లోని క్యూ న్యూస్ ఆఫీస్ లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కూకట్ పల్లి కార్పొరేటర్ కంటెస్టెంట్ శ్రీరామోజు శివ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న గారు మాట్లాడుతూ 60 శాతం ఉన్న తెలంగాణ రాష్ట్రం లో బీసీలదే రాజ్యాధికారం రావాలి అని అన్నారు. రేపు వచ్చే ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి ఉంటాడని దీనికి ప్రతి ఒక్క బీసీ యువకులు అందరూ ఏకం కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాంబాబు , రవిరాజ్ , టిఎన్ఎస్ఎఫ్ చేవెళ్ల పార్లమెంట్ నాయకులు సాయిరామ్, సందీప్, సీత, శ్రావణ్, రంజిత్ పాల్గొన్నారు.

# గెలుపొందిన బాక్సింగ్ క్రీడాకారులకు సన్మానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : యువత విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అన్నారు. ఆదివారం పాతబస్తీ ఫుల్ బాగ్ చమన్ జిహెచ్ఎంసి గ్రౌండ్లో ఇటీవల జయశంకర్ మున్సిపల్ ప్లే గ్రౌండ్ సికింద్రాబాద్ లో జరిగిన జాతీయ బాక్సింగ్ పోటీలలో ఫూల్ బాగ్ చమన్ జిహెచ్ఎంసి గ్రౌండ్ లో గోల్డ్ మెడల్ సాధించిన వారిని సన్మానించారు. కుమారి భవాని ,మరియు బ్రౌన్స్ మెడల్ సాధించిన హెచ్. అభి లకు ప్రశంస పత్రంతోపాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈనెల 19న ఉత్తరప్రదేశ్ లో జరిగే నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్షిప్, 7న యూత్ అండర్ 19 మెన్ అండ్ విమెన్ పోటీలలో ఎన్నికైన కుమారి భవానికి గోల్డ్ మెడల్ సాధించి మన రాష్ట్రానికి మంచి పేరు తెచ్చి జాతీయ బాక్సింగ్ కాంపిటీషన్ కు ఎన్నికయ్యారని ఫుల్ బాగ్ చమన్ జిహెచ్ఎంసి గ్రౌండ్స్ బాక్సింగ్ కోచర్లు ప్రతాప్ ప్రదీప్ మరియు మహర్షి శశి లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫూల్ బాగ్ జిహెచ్ఎంసి గ్రౌండ్ క్రీడాకారులు, మరియు వాకర్ అసోసియేషన్ సభ్యులు ఎస్ సురేందర్, ఈ. గిరీష్ రంగరాజు ప్రభు, తీగల నరేందర్ రెడ్డి, ఆంజనేయులు చారి తో పాటు వివిధ క్రీడలభ్యసించే విద్యార్థులు యువకులు అభినందనలు తెలిపారు.

# వనజీవి రామయ్యకు భారతరత్న ఇవ్వాలి

### -ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర డిమాండ్



హిమాయత్‌నగర్,మేజర్ న్యూస్ : వనజీవి రామయ్యకు భారతరత్న ఇవ్వాలని ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర డిమాండ్ చేశారు. శనివారం సంస్థ ఆధ్వర్యంలో పద్మశ్రీ వనజీవి రామయ్య సంతాప సభ ఎంఎంసీసీ టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ తమ్మినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సంస్థ కార్యవర్గ సభ్యులు బిఎస్పి పార్టీ తెలంగాణ సెంట్రల్ కోఆర్డినేటర్ దయానంద రావుతో కలసి భద్ర మాట్లాడుతూ జీవితం మొత్తం నిస్వార్ధంగా ప్రకృతి పరిరక్షణ కోసం అంకితం చేసిన ధన్యజీవి వనజీవి రామయ్య అని కొనియాడారు. కోటి మొక్కలు పైగా నాటి జీవితం మొత్తం వివిధ వృక్షజాతులను జంతు జాతులను సంరక్షించడం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అంతర్జాతీయ స్థాయి పర్యావరణవేత్త అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆయనకు అభిమానులు ఉన్నారన్నారు. భవిష్యత్ తరాలకు వారి పేరు మీద ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామయ్య జీవిత చరిత్రను పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు అన్ని భాషలలో బోధించాలన్నారు. వారి కాంస్య విగ్రహం ట్యాంక్ బండమీద ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్, కోశాధికారి రిజ్వాన్, సహాయ కార్యదర్శి రాజేష్, రామకృష్ణ, గణేష్, లక్ష్మణ్, లక్ష్మి, నజీమున్నీసా, మోహన్, నాజం, బాబురావు, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ లోని సాయి బాలాజీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంజెనియం స్కూల్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఉప్పరి బాల కృష్ణ, నాయకులు కుంట్ల నందు, అశోక్, శ్రీశైలం యాదవ్, నిర్వాహకులు సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిక్కులకు అత్యంత పవిత్రమైన పండుగ

## -మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్





అమీర్ పేట,మేజర్ న్యూస్: బైశాఖి సిక్కులకు అత్యంత పవిత్రమైన పండుగని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.అమీర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న బైశాకి వేడుకలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి ఆయన ఆదివారం హాజరయ్యారు.అమీర్ పేట గురుద్వార ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ప్రార్థనల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సిక్కు సంప్రదాయాన్ని స్థాపించిన శుభదినం బైశాఖి అని తెలిపారు.ధర్మ పరిరక్షణ కోసం సిక్కులు ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు.సిక్కు గురువుల మార్గదర్శనంలో ప్రతిఒక్కరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,కూతురు నర్సింహ,బలరాం,టిల్లు,సుమిత్ సింగ్,బాసా లక్ష్మి,రాణి కౌర్ తదితరులున్నారు.

# భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ప్రారంభం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 25 తారీకు వరకు వివిధ కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బాచుపల్లి బిజెపి అధ్యక్షులు ప్రసాద్ రాజు, దళిత మోర్చా నాయకుల ఆధ్వర్యంలో బాచుపల్లి హిల్ కౌంటీ నుంచి రాజీవ్ గాంధీ నగర్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్రగా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో సత్కరించడం జరిగినది. అనంతరం బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు మాట్లాడుతూ నిజమైన భారత రాజ్యాంగ పరిరక్షణ నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ద్వారానే సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగ రాజు, కార్యవర్గ సభ్యులు గజ్జెల్లి సంతోష్ కుమార్ పార్లమెంట్ మీడియా కన్వీనర్ సుమన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ సాయి, కృష్ణారెడ్డి మండల నాయకులు నారాయణ మూర్తి, అశోక్ నాయక్, శివప్రసాద్, దినేష్, బీజేవైఎం అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ఉదయ్ కిరణ్, సురేష్




గోపతి, ప్రహ్లాద్ గణేష్ బైరం పవన్, కార్తీక్, ధన, గోపాలకృష్ణం రాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆదివారం జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 10వ రోజు రాజీవ్ గృహకల్ప 26,31,32,33వ డివిజన్లలో పాదయాత్ర చేపట్టారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పెద్ద ఎత్తున పాదయాత్ర జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి గ్రంథాలయ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి మన దేశం గొప్పతనం మన రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా 10వ రోజు నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లోని 26,31,32,33వ డివిజన్లలో పాదయాత్ర కార్యక్రమం చేస్తూ ప్రజల మధ్యకు వెళ్లడం జరిగిందన్నారు. రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే ఈ కార్యక్రమానికి మాతోపాటు మీరందరూ పాల్గొని మీ వంతు బాధ్యతను మీరు నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఎన్ జ్యోతి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఏలూరి సత్య (నాని), లింగాల గంగాధర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, కృష్ణమరాజు, వీరబాబు, నారాయణరెడ్డి, జక్కా మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున్, దాసరి మహేష్ కుమార్, అంజాద్, పంగా శ్రీనివాసరావు, ఫణి, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), ప్రేమ్ కుమార్, కోటేశ్వరి, మౌలేశ్వరరావు, సత్తిరెడ్డి,సరళ లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, గౌస్, పితాని శ్రీనివాసరావు, బాలకృష్ణ, శ్రీనివాస్ (ఆటో), కిషోర్, అమూర్తయ్య, అంజత్, రామకృష్ణ, ఈశ్వర్, శ్రీను, రాజు, దుర్గారావు, సురేష్, నాగభూషణం, సురేందర్ బాబు, రామానాయుడు, నాగన్న, ఆంజనేయులు, కనకరాజు, వీరేష్, లోకేష్, రాముడు, దామోదర్, రాజు, రమేష్, శివ, శ్రీనివాస్, సునీల్, రాంబాబు, బుజ్జి, సరితా రెడ్డి, రాణి, మార్తమ్మ, సత్యవతి, నవ్య, పార్వతమ్మ, ఎం సత్యవతి, ఎన్ సత్యవతి, ఉష, ధనలక్ష్మి, వరలక్ష్మి, సునీత, పుష్ప, లక్ష్మి, నాగమణి, చిన్ని, వీరబాబు, రఘు, బక్క హరి, మొరంపొడి శ్రీనివాస్, తలారి సాయి, బాలాజీ, శ్రీరామ్ రెడ్డి, సురేష్ యాదవ్, మల్లికార్జున్, ప్రవీణ్ (లడ్డు), డింపుల్, మేకల క్రాంతి, మహిపాల్, ఏ సురేష్, నర్సింగ్ రావు, దినేష్, గిరీష్, రాజు యాదవ్, నారాయణరెడ్డి, హరీష్, విజయ్, ప్రశాంత్ రెడ్డి, గూడూరు మురళి, మేడా శ్రీనివాసరావు, అల్లాడి మహేష్,సయ్యద్ రఫీ, చిరంజీవి, వెంకట్, సాంబశివరావు, వీరయ్య, దాసరి మహేష్, ఆంజనేయ వర్మ, దివాకర్ రెడ్డి, తులసీదాస్, రమేష్, గోలి శ్రీనివాస్, మురళీకృష్ణ, లోకనాథం, సత్యనారాయణ రెడ్డి, సురేందర్ యాదవ్, మహమూద్, పవన్, సుబ్బు, నవీన్, జి జిత్తు, మల్లికార్జున్, విష్ణు, శరత్, సాయిరాజ్, గిరిజా కుమారి, యశోద, శ్రీదేవి, కరుణ, సునీత, నగీన, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధనగర్‌లో మహనీయుల విగ్రహాలను పాలతో అభిషేకం చేసిన బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ లో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా సత్యనారాయణ, శ్రీనివాస్, నాగమణి నాయకత్వంలో మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు శుద్ధి చేసి పాలతో అభిషేకం పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పరిసర ప్రాంతాలలో శుభ్రం చేసారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరు దేశ స్వతంత్ర్యంలో భాగస్వాములైన మహనీయుల అన్ని విగ్రహాలకు శుద్ధి చేసే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని మహనీయులను స్మరించుకుంటూ దేశభక్తిని అలవర్చుకోవాలని బౌద్ధనగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు హనుమంతు ముదిరాజ్, కొమురయ్య, సాయి దత్తు, నాగమణి, మమత, సుప్రియ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్య చెప్పిన వెంటనే పరిష్కారం

**మైల్ స్టోన్‌కాలనీలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు**

**సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతా**

**బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మైల్ స్టోన్ కాలనీ వాసులు కాలనీలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని కాలనీలో విద్యుత్ లో వోల్టేజీ సమస్య వస్తుందని అందుకోసం నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కోరారు. స్పందించిన కార్పోరేటర్ విద్యుత్ అధికారులతో చర్చించి కాలనీకి కావాల్సిన నూతన ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేయించాడు. సకాలంలో స్పందించిన సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పోరేటర్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పోరేటర్‌గా నిత్యం ప్రజల మధ్య ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతున్నానని, సమస్యలను తెలుసుకుంటు ఎప్పటికపుడు పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తున్నానని ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటేష్, పద్మావతీ కాలనీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, సునీల్‌బాబు, పంచజాను, ఓం ప్రకాష్, అన్నపూర్ణ, వైష్ణవి, స్వప్న, సరిత, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం కోసం త్యాగం చేసిన సమాజంగా గుర్తింపు

## -కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



అమీర్ పేట,మేజర్ న్యూస్: ధర్మం దేశం కోసం త్యాగం చేసిన సమాజంగా సిక్కులు గుర్తింపు పొందారని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు,కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.అమీర్ పేటలో నిర్వహిస్తున్న బైశాఖి వేడుకలకు ఆయన ఆదివారం హాజరయ్యారు.సిక్కు సోదరులతో కలిసి ప్రార్థనలను చేశారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ సిక్కులు ధర్మం కోసం, దేశం కోసం యుద్ధం చేశారన్నారు.నేరు భారతీయుల స్వాతంత్ర్యంలో వారి పాత్ర ఎనలేనిదని కొనియాడారు.నేటికీ భారత రక్షణలో తమ ప్రాణాలను అడ్డుగోడగా పెడుతున్న వారిలో సిక్కులు ముందుటారన్నారు.దశాబ్దాలుగా అమీర్ పేట గురుద్వార ప్రబంధక్ కమిటీ బైశాఖి వేడుకలను నిర్వహిస్తూ భక్తి భావాన్ని పెంపొందిస్తోందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా గురుద్వారను సందర్శించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రబంధక్ కమిటీ సభ్యులు,అమీర్ పేట కార్పొరేటర్ సరళ, బిజెపి నాయకులు శ్యామ్ సుందర్ గౌడ్,వెల్లాల రామ్మోహన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌కు వచ్చే ప్రతి పైసా ముదిరాజ్ పేద బిడ్డలకే

● కోకాపేటలో ముదిరాజ్ భవన్‌ను నిర్మిస్తా ● ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్





హైదరాబాద్,మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం నుండి ముదిరాజ్ కార్పొరేషన్ కు వచ్చే ప్రతి పైసా ముదిరాజ్ పేద బిడ్డలకే అందిస్తానని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు చింతల నీలకంఠం ఆధ్వర్యంలో టివోలీ గార్డెన్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిందని...ముదిరాజ్ లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఒక ప్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేసిందన్నారు.ఈ ప్లాట్ ఫామ్ ను ప్రతి ముదిరాజ్ బిడ్డ వినియోగించుకొని ఆర్థికంగా,సామాజికంగా ఎదిగాలన్నారు.కోకాపేట లో 5 ఎకరాల స్థలం ఉందని ఆ స్థలంలో ముదిరాజ్ భవన్ ను కట్టిస్తానని ఆయన వెల్లడించారు.పార్టీలకతీతంగా ముదిరాజ్ నాయకులంతా ఏకమై ముదిరాజు కులస్తులను ఆర్థికంగా ఎదిగే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ విషయంలో ముదిరాజ్ జర్నలిస్టులు సహకరించి రాష్ట్రంలో ఉన్న పేద ముదిరాజ్ బిడ్డలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.గత పాలకులు ముదిరాజ్ కులస్తులను విభజించి పాలించారని...అందుకే మనమంతా వెనుక పడ్డామన్నారు.అనంతరం జర్నలిస్టు సంఘం నాయకులు చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు బలరాం,ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గడ్డమీద శ్రీశైలం,గోనెల కుమారస్వామి,ఇండస్ట్రీ అధ్యక్షుడు మర్రి ప్రభాకర్,అడ్వకేట్ ముదిరాజ్ సంఘం నాయకులు వినోద్ కుమార్,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుగ్రీవుడు,రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టు సంఘం నాయకులు భిక్షపతి,సతీష్,శివ,మల్లికార్జున్,భూమయ్య, శివన్న,హరికుమార్ ,చింతల శ్రీనివాస్,సాయన్న,పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆటిజంపై అవగాహనకు 2కే వాకథాన్



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఆటిజంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వాక్ ఏ వేవ్ 2.0 ఉత్సాహంగా జరిగింది. మర్హం రెసొనేటింగ్ రెసిలియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 3వేల మందికి పైగా స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఆటిజంను ఒక లోపంగా కాకుండా,ప్రపంచాన్ని అధ్యయనం చేసే ఒక భిన్నమైన,శక్తివంతమైన విధానంగా అంగీకరించే దిశగా మార్చేందుకు ఈ వాకథాన్ను నిర్వహించారు.న్యూరోడైవర్స్, న్యూరోటిపికల్ వ్యక్తులు కలిసి నడిచి,డ్యాన్స్ చేస్తూ ఒకే లక్ష్యంతో ఉత్సాహంగా జరువుకున్నారు.రంగుల హరివిల్లులా కార్నివాల్,ఆటలు,సృజనాత్మక స్టాల్స్ వాకథాన్ కు విచ్చేసిన కుటుంబాలను ఎంతగానో ఆకర్షించాయి.అభిమానిక యాదవ్,నమ్రతా సద్వాని,హానా రహ్మాన్,ఫరాజ్ సిద్ధిఖి వంటి ప్రముఖులు వాక్ అంబాసిడర్లుగా చేరి ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# ముదిరాజుల హక్కుల కోసం ఆత్మగౌరవ పాదయాత్ర

● బీసీ-ఎలోకి మార్చే వరకు ఆగదు పోరాటం ● ముదిరాజ్ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి ● -దారం యువరాజ్ ముదిరాజ్



హైదరాబాద్,మేజర్ న్యూస్:ముదిరాజ్ హక్కుల సాధన కోసం ముదిరాజ్ సమాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ ఆత్మగౌరవ పాదయాత్ర చేపట్టనున్నట్లు ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజ్ ముదిరాజ్ ప్రకటించారు.ఏప్రిల్ 18న మేడారం నుంచి ప్రారంభమయ్యే పాదయాత్రలో ముదిరాజ్ లంతా భాగస్వామ్యులై తమ హక్కుల సాధన కోసం పోరాడాలని ఆయన పిలువునిచ్చారు.ఈ విషయమై ఆయన ఆదివారం మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీ-డి నుంచి బీసీ-ఎ కి మార్చే వరకు తమ పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.తెలంగాణలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు విద్య,ఉద్యోగ,రాజకీయ,సామాజిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముదిరాజ్ ల అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు.ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కు ప్రతి సంవత్సరం 1000 కోట్ల నిధులు కేటాయించాలన్నారు.చెరువు కుంటలపై, మత్స్య సంపదపై ముదిరాజ్ లకు హక్కులు కల్పించాలన్నారు.మత్స్యకారుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు మంజూరు చేసి,75శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి,దానికి ముదిరాజ్ ను చైర్మన్ గా నియమించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ మత్స్య కో ఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలిని నియమించాలని ప్రభుత్వానికి సూచించారు.50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ మత్స్యకారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు.ముదిరాజ్ ల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్నికోరారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100శాతం మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టాలన్నారు.రాజకీయ రంగములో ముదిరాజ్ ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని,శాసనమండలిలో 3 స్థానాలు, రాజ్యసభలో ఒక స్థానం,10శాతం కార్పొరేషన్లలో ముదిరాజ్ లను చైర్మన్లుగా నియమించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు చేపట్టాలని దారం యువరాజ్ ముదిరాజ్ కోరారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పరమేశ్వర్‌రెడ్డి



కాప్రా :మేజర్ న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ, అందుకు కావాల్సిన నిధులను మంజూరు చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతడ్డిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గత కొన్నేళ్లుగా నియోజకవర్గం పరిదిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకునిధులు కేటాయించాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హులైన యువతకు అవకాశం కల్పించి స్వయం ఉపాధి రంగాలలో రాణించేలా ప్రోత్సాహించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంతడ్డి పరమేశ్వర్రెడ్డికి సూచించారు.

# విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ ధల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



కొంపల్లి మేజర్ న్యూస్ : విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ ధల్ ఆధ్వర్యంలో నందమూరి నగర్, ఓల్డ్ బోయినపల్లిలో దాసాంజనేయ హనుమాన్ మందిరం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమయి ఓల్డ్ బోయినపల్లి లాస్ట్ బస్ స్టాప్, హస్మత్పేట్ మీదుగా గౌలిగూడ రామ్ మందిర చేరుకుంటుంది. ఈ ర్యాలీని ఆదివారం తెలంగాణ ప్రాంత విద్యార్థి ప్రముఖ్ శ్రీకాంత్, బేగంపేట ఏసీపీ, బోయినపల్లి సిఐ పారిశ్రామికవేత్త శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ ప్రారంభించి 19 సంవత్సరాలు పూర్తి కావడం విశేషం. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యోగానంద రాజు, నల్లోలా శేఖర్ (జై శ్రీరామ్), జిల్లా సంయోజక్ మల్లికార్జున్ సహా శివ సాయి కుమార్, రాజేష్, ప్రమోద్, అనీల్, శ్రీకాంత్, నర్సింగ్, సంతోష్, మహేశ్, ఆదిత్య, సాయి రామ్, విజయ్, షణ్ముఖ, అర్జున్, భువన, వివేక్, గౌతం, కౌశిక్, మయూర్, వందలాదిగా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ ప్రతాప్ నగర్ లో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొని హనుమంతునికి పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి. తదుపరి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో కార్యనిర్వహకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# 'కేటీఆర్' సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మల్కాజిగిరిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహా సభకు మౌలాలి డివిజన్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున వివిధ వాహనాలలో ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జై కేసీఆర్, జై కేటీఆర్, జై బీఆర్ ఎస్... అంటూ నినాదాలు చేస్తూ మౌలాలి చౌరస్తా నుంచి ఆనంద్ బాగ్, మల్కాజిగిరి మీదుగా సాయినగర్ లక్ష్మి సాయి గార్డెన్స్ కు గులాబీ దండు ర్యాలీగా తరలి వెళ్లింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, తోట నాగేష్ , మహ్మద్ ఉస్మాన్,అమీనుద్దీన్, దుంబాల సత్తయ్య,ఇబ్రహీం ,ఆదినారాయణ, జోగు శ్రీనివాస్, ఉప్రశీ, వంశీ ముదిరాజ్,బుద్ధి నర్సిం గ్ రావు, గౌలీకర్ శైలేంధర్, గౌలీకర్ దినేష్ కుమార్, హబీబుద్దీన్, సాధిక్,ఇరుగు బాల స్వామి, రాజు రాందాసు, నాగరాజు, జానకీరాం, సాగర్, కాశీనాథ్, అలీమ్, నవాబ్, అజయ్ గౌడ్, గణేష్, జనార్దన్, సిహెచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
14 ఏప్రిల్ 2025

# గాంధీనగర్‌లో...జై బాపు జై భీమ్ జై సంవిధన్ యాత్ర






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు ఆదివారం మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ నగర్ లో జై బావు జై భీమ్ జై సంవిధన్ యాత్ర కార్యక్ర మం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఎ ఫహీం హజ్రై ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయం లో అమలు చేస్తున్న అభివృఎద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. సన్న బియ్యం పంపిణీ, బీసీ రిజర్వేషన్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, గత పది సంవత్సరాల్లో లేని కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, వాటి పంపిణీ గురించి తెలియజేశారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ పూలపల్లి రాము యాదవ్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీను, 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, డివిజన్ కో ఆర్డినేటర్ మోహన్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫరూక్, దేవసహాయం, సత్యనారాయణ,రవి, మంద భాస్కర్, షేక్ జాన్ బీ, వెంకటేష్, యూసఫ్, చుంకు శ్రీనివాస్, శివాజీ, నర్సింహా, పాండు రంగాచారీ, షకీల్, సలీం, మంత్రి, భీంరాజు, అంజన్న, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, శ్యామ్, సాయి, దశరథరెడ్డి, ఇర్ఫాన్, రాజేష్, అక్తర్, ప్రేమ్, కుమార్, నాగార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు

# అమిత్‌షా మాటతీరు మార్చుకోవాలి

## జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమంలో బండి రమేష్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్‌లో జైబాబు జైభీమ్ జైసంవిధాస్ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాజ్యంగ మూలసూత్రాన్ని మార్చాలని అనుకోవడం అవివేకమన్నారు. లోక్‌సభలో గాంధీజీ, అంబేద్కర్ గురించి అమిత్‌షా మాటల తీరుపై ఆయన ఆగ్రహించారు. రాజ్యాంగాన్ని మార్చాలన్న బీజేపీ తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి, విటల్‌రెడ్డి, జమీర్, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్‌రెడ్డి, జమీర్, బర్కత్ అలీ, నరసింహా, మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎస్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నేతలు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నాయకులు ఎవ్వరూ బీఆర్ఎస్ పార్టీలో చేరలేదు : యూత్ కాంగ్రెస్ నాయకుల వెల్లడి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు నాయకత్వంలో మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ తిరుగు లేని శక్తిగా నిలిచిందని , మా పార్టీనాయకులు ఎవ్వరూ బీఆర్ఎస్ పార్టీలో చేరలేదని యూత్ కాంగ్రెస్ నాయకు లు సాయి కిషోర్, అజయ్, రాహుల్, రాజ్, మధు, యూసిఫ్, మణికంఠ, వంశీ, శ్యాం, వరుణ్, శశి, నిఖిల్ తెలిపారు. ఆదివారం ఆనంద్ బాగ్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..తమ పార్టీకి చెందిన నాయకులు ఎవరూ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరలేదని స్పష్టం చేశారు. వారంతా గతంలో దివంగత మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి అనుచరులేనని, వారికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. మైనంపల్లి హన్మంతరావు దయా దాక్షిణ్యాలతోనే మల్కాజిగిరి నియోజకవర్గం లో కొందరు బీఆర్ఎస్ కార్పొరేటర్లుగా గెలిచా రని వారు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి గురిం చి మాట్లాడే అర్హత, మాజీ మంత్రి కేటీఆర్ కు లేనే లేదని, ఆయన మల్కాజిగిరికి వచ్చి తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేద ని, కాంగ్రెస్ పార్టీ తరవున తగిన రీతిలో బుద్ధి చెప్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.

తెలుగు సిని జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్ కంటెస్టెడ్ ప్రెసిడెంట్ సంకూరి రవీందర్ చిత్రపురి కాలనీ లో కనకదుర్గమ్మ ఆలయం లో, ల్యాంకో హిల్స్ వద్ద శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కుటుంబ సభ్యులు, స్నేహితుల తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం నాకు సైన్ ఇండస్ట్రీ పెద్దలు హాజరయ్యారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

### కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్‌లో ఆదివారం శ్రీమంజు ఆసుపత్రి, మోతీనగర్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత మేగా వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అల్లాపూర్ డివిజన్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పంజాబీ సంస్కృతికి అద్భుత వేదికగా హైదరాబాద్‌లో బైశాఖి మేళా

### గుర్దాస్ మాన్ గానం, భంగ్రా నృఎత్యాలతో ఉత్సాహన్నిచ్చిన వేడుక



బంజారాహిల్స్ ,మేజర్‌న్యూస్ : హైదరాబాద్ నోవోటెల్ హెచ్ఐసీసీ వేదికగా జరిగిన పంజాబీ సాంస్కృఎతిక ఉత్సవం ప్రేక్షకులకు మధురానుభూతులను అందించింది. ప్రముఖ గాయకుడు గుర్దాస్ మాన్ హృఎదయాలను తాకే పాటలతో అలరించగా, హాస్య కళాకారుడు శశి ధీమాన్ నవ్వులతో హోరెత్తించారు. చండీగఢ్ మరియు పాటియాలా నుంచి వచ్చిన నృఎత్యబృ ఎందాల భంగ్రా, గిద్దా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన పంజాబీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.ఈ వేడుకలో వంశీరామ్ బిల్డర్స్, ప్రీమియర్ ఎనర్జీస్, నీరూస్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులతో పాటు ఐఏఎస్, డీఐజీ, వైద్య నిపుణులు తదితర ప్రముఖులు హాజరయ్యారు. పంజాబీ సంస్కృఎతి వైభవాన్ని ప్రదర్శించిన ఈ మేళా, తెలంగాణలో సాంస్కృఎతిక ఐక్యతకు గొప్ప ఉదాహరణగా నిలిచింది.

# వక్ఫ్ బచావ్ మార్చ్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఆదివారం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ట్యాంక్ బండ్ పై గల అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన వక్ఫ్ బచావ్ మార్చ్ కార్యక్రమంలో టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి పాల్గొన్నారు.



ఈ నెల 20వన జరిగే కూతురు వివాహానికి రావాలని మాజీ ముఖ్యమంత్రి బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని ఎర్రవెల్లి లోని ఆయన వ్యవసాయ క్షేత్రం లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి